## సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 16: ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సోమవారం ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద చేశారు. ప్రజారంజక మేనిఫెస్టోను ప్రకటించినందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

## అసత్య ఆరోపణలు మానుకోవాలి

గూడూరు, అక్టోబర్16: బీఆర్‌ఎస్‌పై కాంగ్రెస్ నాయకులు అసత్య ఆరోపణలు మానుకోవాలని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బోడ కిషన్‌నాయక్ అన్నారు. సోమవారం గుండెంగ గ్రామంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామం నుంచి బీఆర్‌ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీలో చేరినట్లు అసత్య ఆరోపణలు, ప్రకటనలు ఆ పార్టీ నాయకులు ఇచ్చారని, వాటిని ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ నాయకత్వంలో గ్రామంలో కోట్ల రూపాయలతో ఇప్పటి వరకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశారని, బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి జరిగిందని, పార్టీని వదిలి కార్యకర్తలు, నాయకులు వెళ్లరన్నారు. రానున్న రోజుల్లో బీఆర్‌ఎస్‌లోనే భారీ చేరికలు ఉంటాయన్నారు. సమావేశంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు చీకటి వీరన్న, నాయకులు బాలు, రవి, యాకయ్య, బిక్కు, అశోక్, ఎం రవి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీటీసీ కిషన్‌నాయక్

# బీఆర్‌ఎస్ మేనిఫెస్టో అద్భుతం

### డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వీరన్న

డోర్నకల్, అక్టోబర్ 16: సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టో అద్భుతమని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాటాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోతో కాంగ్రెస్, బీజేపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. దివ్యాంగులకు రూ.6 వేలు, ఆసరా పెన్షన్ రూ.5వేలకు, రైతుబంధు రూ.16వేలకు పెంచడం ఎంతో సంతోషకరమన్నారు. సీఎం కేసీఆర్ మాట ఇస్తే తప్పని నాయకుడని కొనియాడారు. సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా రూ.3వేలు అందించడం, వంట గ్యాస్ రూ.400కు ఇవ్వడం పేద కుటుంబాలకు ఉపయోగపడుతుందన్నారు. ఆరోగ్యశ్రీ గరిష్ఠ పరిమితి రూ.15లక్షలు పెంచడం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేందుకు దోహదపడుతుందన్నారు. తెలంగాణ అన్నపూర్ణ పథకం ద్వారా సన్నబియ్యం పంపిణీ, తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ. 5లక్షల బీమా వర్తింపజేయడం పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ మళ్లీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రతి గడపకూ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మున్సిపాలిటీ పాలకవర్గం తరఫున సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ కృతజ్ఞతలు తెలిపారు.



డోర్నకల్: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వీరన్న



గార్ల: మాట్లాడుతున్న ఎంపీటీసీ రమేశ్

### మేనిఫెస్టో చరిత్రాత్మకం : ఎంపీటీసీ

గార్ల: బీఆర్‌ఎస్ మేనిఫెస్టో చరిత్రాత్మకమని ఎంపీటీసీ శీలంశెట్టి రమేశ్ అన్నారు. మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలు మోస పూరిత హామీలతో ప్రజలను ప్రలోభపెట్టేందుకు కుట్ర చేస్తున్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు దిమ్మతిరిగిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాల అమల్లో ముందుకు తీసుకెళ్తున్న సీఎం కేసీఆర్ మూడో సారి ఘనవిజయం సాధిస్తారన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని సీఎం కేసీఆర్‌కు కానుక అందజేస్తామన్నారు. కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు బీఆర్‌ఎస్ అభ్యర్థుల విజయానికి సైనికుల్లా పని చేస్తామన్నారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే హరిప్రియా నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## 'పర్యాటక ప్రదేశాలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యం భేష్'

పాలకుర్తి, అక్టోబర్16 : సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని ప్రాంతాలను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారని పద్యకవి పరావస్తు చిన్నయసూరి సాహితీ సమితి అధ్యక్షుడు డాక్టర్ వైష్ణవ వెంకట రమణామూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మహాకవి పాల్కురికీ సోమనాథుడిని దర్శించుకున్నారు. తాను రాసిన పద్య కావ్యం 'నాయనారుల చరిత్ర' ప్రచురణ, ఆశీస్సుల కోసం నంద్యాల నుంచి పాలకుర్తికి వచ్చినట్లు తెలిపారు. సోమేశ్వరస్వామికి పూజలు చేసిన అనంతరం కావ్య రాతప్రతిని సోమనాథుడి పాదాల చెంత ఉంచినట్లు తెలిపారు. సోమనాథుడి భారీ విగ్రహాన్ని చూసి విస్మయానికి గురయ్యానని కవుల జన్మస్థలాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశంసించారు. సోమనాథుడు, బమ్మెర పోతన, వాల్మీకి జన్మస్థలం వల్మిడి వంటి మహాకవుల జన్మస్థలాలను పర్యాటక కేంద్రాలుగా ప్రభుత్వం తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు.



సోమనాథుడిని సందర్శించిన కవి వెంకటరమణమూర్తి

## ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు పాటించాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 16: జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఈనెల 25 వరకు దసరా సెలవులు ఇచ్చామని, కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. నిబంధనలు పాటించని పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఈవో హెచ్చరించారు.

## నేడు సాఫ్ట్‌బాల్ సీనియర్ జట్టు ఎంపిక

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 16: పట్టణంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో నేడు సాఫ్ట్‌బాల్ సీనియర్ జిల్లా పురుషుల జట్టు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఉప్పాడ సంజీవరావు, సెక్రటరీ సమ్మెట ప్రేమ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఉదయం 10 గంటల వరకు హాజరు కావాలని, ఇందులో ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.

## పురోహితుడు సంతోష్‌కు సన్మానం



సంతోష్‌ను సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 16: మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల పూసపల్లి గ్రామానికి చెందిన పురోహితుడు శ్రీపాద సంతోష్ కృపాకరాచార్యులును సోమవారం హైదరాబాద్‌లో సన్మానించారు. బహదూర్‌పల్లిలో కాశీవిశ్వేశ్వర సహిత అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠను వైభవంగా నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో 100వ విగ్రహ ప్రతిష్ఠ కావడం విశేషం. నిర్వాహకులు సంతోష్‌ను శత ప్రతిష్ఠచార్యులని అభినందించి సత్కరించారు.

## రేపు మరిపెడలో జాబ్ మేళా

మరిపెడ, అక్టోబర్ 16: మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 18న పీఆర్ అగ్రి ఇన్‌పుట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు సైదులు ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, డిగ్రీ ఉత్తీర్ణులైన వారితో పాటు ఫెయిల్ అయిన వారు సైతం బయోడేటాతో హాజరు కాలన్నారు. డోర్నకల్, పాలకుర్తి, పాలేరు, మహబూబాబాద్ నియోజకవర్గాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# చెక్‌పోస్టులను తనిఖీ చేసిన అధికారులు



వాహనాలను తనిఖీ చేసి వివరాలు సేకరిస్తున్న ఏఎస్పీ చెన్నయ్య

డోర్నకల్, అక్టోబర్ 16: ఎన్నికల కోడ్ దృష్ట్యా డోర్నకల్‌లో ఏర్పాటు చేసిన ఎస్‌ఎస్‌టీ చెక్ పోస్టును, ముల్కలపల్లి శివారులో ఏర్పాటు చేసిన ఎస్‌ఎస్‌టీ చెక్ పోస్టును అదనపు కలెక్టర్ డేవిడ్, ఏఎస్పీ చెన్నయ్య సోమవారం తనిఖీ చేశారు. ఎన్నికల వేళ అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బంది, అధికారులకు సూచించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా వాహనాలను విస్తృతంగా తనిఖీ చేసి, వివరాలను రికార్డు చేసుకోవాలని సూచించారు. ముల్కలపల్లి ఎస్‌ఎస్‌టీ చెక్ పోస్టు వద్ద బైక్‌ను తనిఖీ చేయగా రూ.50వేల నగదు లభ్యమవగా, పత్రాలు ఉండడంతో వదిలేశారు. డోర్నకల్ ఎస్‌ఎస్‌టీ చెక్‌పోస్టు వద్ద ఖమ్మంకు చెందిన చికెన్ వ్యాపారి శీలం భద్రయ్య బైక్‌పై వెళ్తుండగా తనిఖీ చేయగా రూ.1,68,500 నగదు పట్టుకున్నారు. ఎలాంటి బిల్లు లేకపోవడంతో సీజ్ చేశారు.

### మరిపెడలో ఎస్సై పవన్ నేతృత్వంలో..

మరిపెడ: వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ఎస్సై దూలం పవన్ నేతృత్వంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. సరైన ఆధారాలు లేకపోతే నగదును సీజ్ చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియ జేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, ఏటిగడ్డ తండా, గుమ్ముడూర్ కాపురస్తులగు శ్రీ గుగులోతు చిన్న, తండ్రి: ఈర్య, నివాసం: మహబూబాబాద్, మండలం మహబూబాబాద్ జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ దస్తావేజు నెం. 11618/2023, తేది: 13-09-2023 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్థి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ పట్టణములోని మున్సిపల్ పరిధిలోని డోర్‌నెం. 1-6-230/2/5A, విస్తీర్ణం: 240.48 చ.గ.లు లేదా 201.07 చ.మీ.లు గల దానికి హద్దులు తూర్పు: రమేష్ గృహము, పడమర: ఇతరుల స్థలం, ఉత్తరం: వాంకుడోతు వీరన్న స్థలం, దక్షిణం: ఆర్ & బి రోడ్డు (నర్సంపేట పోవు రోడ్డు).

తేది. 16-10-2023

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

## సునీల్‌రెడ్డి సేవలు అభినందనీయం



భూమి పూజ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పెద్దవంగర, అక్టోబర్16: మండలంలోని చిన్నవంగర గ్రామంలో కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి, గ్రామానికి చెందిన ఎన్నారై, పాకనాటి సునీల్ రెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమని రైతుబంధు సమితి మండల కన్వీనర్ పాకనాటి సోమారెడ్డి అన్నారు. సోమవారం ఆలయ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసి మాట్లాడారు. సొంత డబ్బుతో ఆలయ నిర్మాణం చేపట్టడం ఎంతో శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, మాజీ మండల అధ్యక్షుడు సోమనర్సింహారెడ్డి, నాయకులు విజయ్‌పాల్‌రెడ్డి, శేఖర్, గౌడ సంఘం నాయకులు శ్రీనివాస్, సోమన్న, రవి, నవీన్, నగేశ్, లింగన్న పాల్గొన్నారు.

VAAGDEVI COLLEGE OF ENGINEERING
Autonomous | Accredited by NAAC with 'A' Grade | JNTUH Recognised Research Centre
Private Un-Aided Non-Minority, Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH
CET CODE: VAGE
Khammam Road, Bollikunta, Warangal-506 005, Telangana State

ADMISSION NOTIFICATION - M.TECH
Spot Admissions for the A.Y. 2023-24

Interested candidates can attend the Spot Admissions in to the following M.Tech Specilizations with all original certificates and prescribed fee on **17.10.2023 by 10:30am.**

- Structural Engineering
- Power System Control & Automation
- VLSI System Design
- Power Electronics
- Thermal Engineering
- Computer Science and Engineering

**Note:** Admissions will be made as per the Convener, TSPGECET-2023.

Date: 16.10.2023
Sd/- Principal

8886536969
www.vaagdevi.edu.in